TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **09.09.2013**, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లోని చంద్రం భవన్‌లో **కాళోజీ శత జయంతి సందర్భంగా ఎస్. అమర్‌నాథ్ డైరెక్షన్‌లో చిత్రలేఖా స్టుడియోస్‌వారి "మన కాళోజీ" అనే డాక్యుమెంటరీ ఫిల్మ్ ప్రదర్శించబడింది**. తదనంతరం ఈ అంశంపై 86వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ భిక్షం గుజ్జా, పర్యావరణవేత్త, శ్రీ పున్నా క్రిష్ణమూర్తి, జర్నలిస్ట్, శ్రీ బి. అజిత్‌నాగ్, ఫిల్మ్ మేకర్, శ్రీ ఎ. శరత్‌బాబు, సినిమాటోగ్రఫీ....తదితరులు వక్తలుగా మాట్లాడుతూ

కాళోజీ నారాయణరావు నిజామాబాద్ ఆంధ్ర మహాసభల్లో పాల్గొన్నది మొదలు 2002లో చనిపోయేవరకు మొత్తం ఆరున్నర శతాబ్దాలపాటు నిరంతరం ప్రజా క్షేత్రంలో న్యాయంవైపు, పీడుతులవైపు నిలబడ్డ గొంతుక కాళోజీ. సుమారు ఒక శతాబ్ద కాలాన్ని చారిత్రకంగా, రాజకీయంగా, సామాజికంగా ప్రభావితం చేసిన కాళోజీ నారాయణరావు తెలంగాణ జాతిపితలాంటివారు. కాళోజీ జీవితమంతా ప్రజా ఉద్యమంగా నడిచింది. ఆయన రజాకార్ల విధానాన్ని విర్శించాడు. రజాకార్లు చేసిన దుశ్చర్యలను, దుర్మార్గాలను, హత్యలను, మానభంగాలను నిరశిస్తూ, కవిత్వంలోనూ వాళ్ళను ఖండించాడు. ఆంధ్రాలో తెలంగాణ భాష గురించి చేసే అవహేళనను తిప్పికొడుతూ తెలంగాణ 'యాస'నెపుడూ యీసడించు భాషీయుల "సుహృద్భావన" ఎంతని వర్ణించుట సిగ్గుచేటు. వాక్యంలో మూడు పాళ్ళు ఇంగ్లీషు వాడుకుంటూ తెలంగాటణీయుల మాటలో ఉర్దూ పదం దొర్లగానే హి హీ అని ఇగిలించెడి సమగ్రాంధ్రవాదులను ఏమనవలెనో తోచదు' అని ఒక దీర్ఘ కవితను చెప్తూ తెలంగాణ భాష గొప్పతనం గురించి చెప్పారు. అప్పటికి, ఇప్పటికి, ఎప్పటికీ ఒక నినాదంఆ "దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరందాకా తన్ని తరుముతం ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం" అనే కవిత ఉద్యమంలో నిలచిపోయింది. ఇక కాళోజీ వ్యక్తిత్వం, ఖచ్చితత్వం ఆయన ప్రపంచంలోని అన్ని గొడవలను తన గొడవగా చూస్తూ "నా గొడవ" ను ప్రజలముందు ఉంచారు. ఈరోజు జరిగిన సేవ్ ఎ.పి. చూస్తే తప్పకుండా కాళోజీ దాన్ని ఫాసిజంతో పోల్చేవాడని వక్తలు పేర్కొన్నారు. అందుకే ఆయన తన కవిత్వంలో ఒకచోట ముఖ్యమంత్రి స్వయంగా సఖ్యత చేదిస్తాడు, ప్రాంతీయాధ్యక్షుడు ప్రక్కతాళ మేస్తాడని రాజకీయ నాయకులు తెలంగాణాని దోచుకోవడంలో చూపే ఐక్యతను చాటి చెప్పాడు. ఇది ఇప్పడికీ సందర్భోచితం అని వక్తలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఆర్‌సి ఛైర్మన్ ఎమ్. వేదకుమార్, కొమ్మిడి నర్సింహారెడ్డి, డి.వేలాద్రి, శ్యాంప్రసాద్ రెడ్డి....తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ జీవన్ కుమార్, కాళోజీ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ కన్వీనర్ అధ్యక్షత వహించారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**కోఆర్డినేటర్**